క్లుప్తంగా

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చేపూరి కొండలు


చేపూరి కొండలు

చిలుకూరు : ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చిలుకూరు గ్రామానికి చెందిన చేపూరి కొండలు నియమితులయ్యారు. ఈ నెల 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర మహాసభల్లో తనను నియమించినట్లు ఆయన మంగళవారం విలేకరులకు తెలిపారు. తన నియామకానికి సహకరించిన అందరికీ ధన్య వాదాలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ


యాతవాకిళ్లలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మంగ

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు యాత వాకిళ్ల, బీల్యానాయక్‌తండా తదితర గ్రామా ల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను మంగళవారం తహ సీల్దార్ మంగ తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రా ల్లో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఓటర్లకు అసౌకర్యం లేకుండా కేంద్రాలు ఉండా లని ఎంపీఓకు సూచించారు. ఆమె వెంట ఎం పీఓ ఆంజనేయులు, ఆర్‌ఐ, కార్యదర్శులు, పం చాయతీ సిబ్బంది, హెచ్‌ఎంలు ఉన్నారు.

శోభన్‌కు నివాళి


శోభన్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న పిల్లుట్ల రఘు

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామా నికి చెందిన జర్నలిస్టు బత్తిని శోభన్ మృతిచెం దారు. మంగళవారం శోభన్ మృతదేహాన్ని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు సందర్శించి పూలమాల లు వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అప్పన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన మేకపోతుల రాములు కుటుంబాన్ని పరామర్శించారు. కార్య క్రమంలో గ్రామస్తులు ఓజో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు శోభన్ మృతి బాధాకరం

గరిడేపల్లి : జర్నలిస్టుగా చిన వయస్సు నుంచే ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికి తీయడంలో ముం దంజలో ఉన్న శోభన్ చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరమని గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులు అన్నారు. శోభన్ మృతికి సంతాపం తెలిపి బాధిత కుటుంబానికి ప్రెస్‌క్లబ్ నుంచి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ముచ్చర్ల గోపాలకృష్ణ, మేకపోతుల వెంకటేశ్వర్లు, తాటి కొండ లక్ష్మణ్, నట్టే కోటేశ్వరరావు, చాగంటి వీరయ్య, కొలిపాక జగదీష్, ఎల్లావుల వెంకటే ష్, రావుల వెంకన్న, వల్లపుదాసు జోషు, కడారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలి

మోతె : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడారు. మతోన్మాదం విధానాలను అనుసరిస్తున్న బీజేపీని సైతం ఓడించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం సీపీఎంకు వైరా, మిర్యాలగూ డెం స్థానాలు కేటాయించాలని, లేనియెడల సూర్యాపేట జిల్లాలోని అన్ని స్థానాల్లో సీపీఎం పోటీ చేస్తుందన్నారు. పార్టీ మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, నాయకులు గుం టగాని ఏసు, దోసపాటి శ్రీను పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు


అరెస్ట్ అయిన నాయకులు

మఠంపల్లి : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ లో నిరసన తెలుపుతారనే అనుమానంతో మం గళవారం తెల్లవారుజామున మఠంపల్లి పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బాలాజీనాయక్, టీజేఎస్ రాష్ట్ర నాయకులు భిక్షంనాయక్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్య దర్శి చందర్‌రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయ కుడు ప్రసాద్‌మాదిగ తదితరులు ఉన్నారు.

నేరేడుచర్ల : హుజూర్‌నగర్‌లో జరగనున్న సీఎం ఆశీర్వాద సభను అడ్డుకునేందుకు బయ లుదేరిన సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకు లను మంగళవారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సీఎం వెళ్లిపో యిన అనంతరం వదిలివేశారు. అరెస్టయిన వారిలో ప్రజా పంథా నాయకులు సయ్యద్ హుస్సేన్, కరుణాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపా ధ్యక్షుడు చంద్రయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్

- హుజూర్‌నగర్‌లో ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన జనం
- ఫ్లెక్సీలు, తోరణాలు, జెండాలతో పట్టణమంతా గులాబీమయం



హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి. చిత్రంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు

హుజూర్‌నగర్ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూర్‌నగర్‌లో మంగళవారం నిర్వ హించిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం అయింది. దీంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్ నెలకొం ది. సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సభకు జనం పోటెత్తడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ఈ సభను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని జయప్రదం చేయడంలో సఫలీకృతమయ్యారు. పట్టణంలోని ప్రధాన రోడ్లు, సభా ప్రాంగణంలో సీఎం కేసీఆర్ ఫొటోలతో కూడిన భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, గులాబీ తోరణాలతో గులాబీమయంగా మారింది. సభకు వచ్చిన జనం కూడా గులాబీ జెం డాలు, కండువాలు వేసుకుని రావడంతో అంతా గులాబీమయమైంది. నవంబర్ చివరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నిర్వహించిన ఈ సభకు నియోజకవర్గంలోని హుజూర్‌నగర్, మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, పాలక వీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తండో పతండాలుగా తరలివచ్చారు. గ్రామీణ ప్రాంతాలు కావడంతో ఎక్కవ మంది ట్రాక్టర్లు, ఆటోలు తదితర వాహనాలపై సభా ప్రాంగణానికి చేరుకు న్నారు. సభకు వచ్చి వెళ్లే వాహనాలతో చాలా చోట్ల ట్రాఫిక్ జామ్ అయి రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసుల రంగప్రవేశంతో ట్రాఫిక్ చిక్కు లు తప్పాయి. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, గిరిజన తండాల నుంచి సైతం వాహనాలలో ప్రజలు అనుకున్నదానికంటే ఎక్కువగానే హాజర య్యారని బీఆర్‌ఎస్ నాయకులు ప్రకటించారు.

కళాకారుల ఆటాపాటలు.. మహిళా ప్రజాప్రతినిధుల నృత్యాలు

ప్రజా ఆశీర్వాద సభలో కళాకారుల ఆటపాటలకు స్టేజీ మీద ఉన్న ఎమ్మెల్యే సతీమణి రజితతో పాటు కాసోజు శంకరమ్మ ఇతర మహిళా ప్రజాప్రతినిధు లు, నాయకురాళ్లు నృత్యాలు చేయడంతో సభకు వచ్చిన ప్రజలు ముఖ్యంగా మహిళలు కూడా నృత్యా లు చేసి స్టెప్పులు వేశారు. అయితే ఎమ్మెల్యేగా శానంపూడి సైదిరెడ్డి వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ అభివృద్ధికి తనది బాధ్యత అని సభలో సాక్షాత్తు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని చెప్పడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల ఆనందానికి అవధు లు లేకుండా పోయాయి.


ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు


సభలో పాటలు పాడుతున్న కళాకారులు మిట్టపల్లి సురేందర్, సందీప్

సీఎం కేసీఆర్ సభ సైడ్‌లైట్స్

- మధ్యాహ్నం 12 గంటల నుంచి సీఎం సభకు ప్రజల రాక మొదలైంది.
- సభలో మట్టపల్లి సురేందర్ కళాబృందం ఆటాపాటలతో ప్రజలను హోరెత్తించారు.
- సభా వేదికపైన కాసోజు శంకరమ్మ మహిళా నాయకురాళ్లతో కలిసి నృత్యం చేసి ప్రజల్లో జోష్ నింపారు.
- మధ్యాహ్నం 2గంటలకు సభా ప్రాంగణం గ్యాలరీలు పార్టీ శ్రేణులు, ప్రజలతో నిండాయి.
- మధ్యాహ్నం 2.20 గంటలకు సభా వేదికపైకి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వచ్చారు.
- 2.46 గంటలకు సీఎం ఉన్న హెలికాప్టర్ పట్టణంలో చక్కర్లు కొట్టింది.
- 2.49 గంటలకు హెలికాప్టర్ ల్యాండ్ అయింది.
- 2.50 గంటలకు సభా వేదికపైకి మాజీ స్పీకర్ మధుసూదనాచారి వచ్చారు.
- 2.56 గంటలకు ప్రజా ఆశీర్వాద సభా వేదికపైకి సీఎం కేసీఆర్ చేరుకొని ప్రజలు, నాయకులకు అభివాదం చేశారు.
- సభా వేదికపైకి సీఎం కేసీఆర్ రాకతో హర్షధ్వానాలతో యువత కేరింతలు కొట్టారు.
- 2.58 గంటల నుంచి 3.04 గంటల వరకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రసంగం
- 3.06 గంటల నుంచి 3.34 గంటల వరకు సీఎం కేసీఆర్ ప్రసంగించారు.
- కేసీఆర్ ప్రసంగం ప్రారంభించగానే సభా ప్రాంగణంలో ప్రజలు కేరింతలు కొట్టారు.
- సీఎం కేసీఆర్ 28 నిమిషాల పాటు ప్రసంగించారు.
- సభకు వచ్చిన ప్రజలకు వలంటీర్లతో తాగునీరు, మజ్జిగ పంపిణీ చేయించారు.
- 3.45 గంటలకు సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో తిరుగు పయనమయ్యారు.
- హెలికాప్టర్‌ను చూసేందుకు హెలిప్యాడ్ వద్దకు ప్రజలు ఎగబడ్డారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న మల్లయ్యయాదవ్

కోదాడ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే బొల్లం మల్ల య్యయాదవ్ సూచించారు. మంగళవారం కోదాడ లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జరిగిన కోదాడ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. త్వరలో జర గనున్న ఎన్నికల్లో కోదాడలో బీఆర్‌ఎస్ పార్టీ ఘన విజయం సాధించబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభు త్వమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సత్తిబాబు, రోజారమణి, గంధం పాండు, తొగరు రమేష్, శంకరశెట్టి కోటేశ్వ రరావు, జొన్నలగడ్డ శ్రీను, సురేష్‌ప్రసాద్, కత్రం సీతారామిరెడ్డి, దేవబత్తిని వెంకటనర్సయ్య తదితరు లు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసినందుకే ప్రజాదరణ ఉంది

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


అనంతగిరి : సర్పంచ్ వీరమ్మరంగారెడ్డిలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఉత్తమ్

అనంతగిరి : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గా ల్లో కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చేసినందుకే ప్రజాదరణ కలిగి ఉన్నామని ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని త్రిపురవరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆ గ్రామ సర్పంచ్ మండడి వీరమ్మరంగారెడ్డితో పాటు సుమారు నూట ఇరవై కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొణతం ఉమ, పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోతు బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, నెల్లూరి వినయ్, రాఘవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సైదు లు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని 11, 12 వార్డులు, మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్, సీపీఎం నాయకులు మంగళవారం టీపీ సీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజు, ఎరుకల వినోద్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గోవిందు, వెంకయ్య, రామంజీ, అర్జునుడు, పుల్లయ్య, నరసిం హారావు, భిక్షం, రామకృష్ణ, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి యరగాని నాగన్నగౌడ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్య క్షుడు నిజాముద్దీన్, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, శివరాంయాదవ్ తదితరు లు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి


కోదాడఅర్బన్ : పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



నేరేడుచర్ల : విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కోదాడఅర్బన్ : భారత తొలి హోంమంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతిని మంగళవారం కోదాడలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సీహెచ్ శ్రీనివాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు కనగాల వెంక ట్రామయ్య, నూనె సులోచన, కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

కోదాడఅర్బన్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతిని పురస్కరించుకుని కోదాడలోని కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ పటేల్ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం ఏక్తా దివస్ ప్రతిజ్ఞను విద్యార్థులచే చేయిం చారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వేముల వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల : దివంగత సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలే ఖనం, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, లయన్స్ క్లబ్ అధ్యక్షులడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, జిలకర రామ స్వామి, సూర్యనారాయణరెడ్డి, సత్యనారాయణ, కందిబండ శ్రీనివాస్‌రావు, విశ్వనాథ్, అధ్యాపకులు మాధవి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, సునీత పాల్గొన్నారు.

మట్టపల్లిలో నృసింహుడి నిత్యకల్యాణం


నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకు లు మంగళవారం వేదమంత్రాలతో వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అర్చనలు, నిత్యహోమం, మూలవిరాట్‌మూర్తికి పం చామృతాభిషేకం, ఎదుర్కోళ్ల మహోత్సవం చేప ట్టారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో అలంకరించి కల్యాణతంతు మొద లుపెట్టారు. ముందుగా విష్వక్సేనపూజ, పుణ్యాహ వచనం, రక్షాభంధనం, రుత్విగ్వరణం, పంచగవ్య ప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలం బ్రాల కార్యక్రమంతో కల్యాణం ఘట్టం నిర్వహిం చారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలతో మహానివేదన గావించారు.అదేవిధంగా క్షేత్ర పాల కుడైన శ్రీఆంజనేయస్వామికి తమలపాకులతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆం జనేయాచార్యులు, వంశీ, భక్తులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శ్రీసుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లిలో గల శ్రీపా ర్వతీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో మంగళ వారం అర్చకులు శ్రీవల్లీ, దేవసేనా సమేత శ్రీసు బ్రహ్మణ్యస్వామి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గణపతిపూజ, పుణ్యాహవ చనం, రక్షాభంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రా శన, మధుపర్కపూజ, మాంగల్యధారణ నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెన్నూరు మట్టపల్లిరావు, ఈఓ నవీన్ అర్చకులు దుర్గాప్రసాద్‌శర్మ, లక్ష్మీనరసింహమూర్తి, సుబ్రహ్మ ణ్యం, శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు, రాజేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ చూపిన మార్గంలో నడవాలి


కోదాడ : ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి


గరిడేపల్లిలో..

కోదాడ : మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ చూపిన మార్గంలో నడిచి ప్రజాసేవకు పునరంకిత మవుదామని కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వంగ వేటి రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి, చింతల పాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇం దిరాగాంధీ 39వ వర్ధంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కొప్పుల జైపాల్‌రెడ్డి, ఎలక నరేందర్‌రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, కోటేశ్వర రావు, జానకిరెడ్డి, శ్రీనివాస్, రవి, యూసుబ్, వెం కట్, తదితరులు పాల్గొన్నారు.

విజయరాఘవపురంలో..

విజయరాఘవపురంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడు కలను కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోదేశి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాలపాటి ప్రవీణ్, యూత్ కాంగ్రె స్ మండల అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, నరేష్, జగన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

అనంతగిరి : దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మం డల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గునుకుల గోపాల్‌రెడ్డి, కొండపల్లి వాసు, బానోతు బాబునాయక్, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, బుర్ర పుల్లారెడ్డి, డేగ కొండయ్య, కొణతం శ్రీనివాసరెడ్డి, కంటు వేణు, రవినాయక్, పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతిని మంగళవారం కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పేద కుటుం బాలకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గాదె లూర్దుమారెడ్డి, జయభారత్‌రెడ్డి, మహేష్‌గౌడ్, వీరబాబు, నరసింహరావు, లక్ష్మీ నారాయణ, చంద్రయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పట్టణంలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, నాయకు లు వెంకటేశ్వర్లు, పాండునాయక్, తాళ్ల సురేష్‌రెడ్డి, సైదానాయక్, ఇస్తియాక్, శ్రీను, కోటేశ్వర్‌రావు, పిచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, సోమయ్య, వీర బాబు, రజాక్, సైదులు తదితరులు ఉన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

గరిడేపల్లి : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కల్మలచె రువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇం దిరా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ ములగుండ్ల విజయసీతారాంరెడ్డి, గుండు రామాంజీగౌడ్, కటకం రమేష్, ఆరె కృష్ణారెడ్డి, సత్యనారాయణ, చాంద్‌మియా, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.


మఠంపల్లిలో..


మునగాలలో..


నేరేడుచర్లలో..

బీఆర్‌ఎస్ పార్టీ పతనం ఖాయం

గరిడేపల్లి : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల ప్రకటింపుతో బీఆర్‌ఎస్ పతనం ఖాయమైందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెంకట్రాం పురం, కల్మలచెరువు, సీత్లాతండా, గారకుంటతం డా, పరెడ్డిగూడెం, గానుగబండ, కొండయ్యగూడెం , సర్వారం, లక్ష్మీపురం, అబ్బిరెడ్డిగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామంజీగౌడ్, రంగనాథ్, కటకం రమేష్, బచ్చల కూరి కృష్ణప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు ఇంటింటి ప్రచారం

మునగాల : మండలంలోని నర్సింహులగూడెం, సీతానగరం, విజయరాఘవపురం గ్రామాల్లో మంగ ళవారం యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిల్లే పల్లి శ్రీనివాస్, సారెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కొప్పుల జైపా ల్‌రెడ్డి, ఎలక నరేందర్‌రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, జానకిరెడ్డి, శ్రీనివాస్, రవి, యూ సుబ్, వెంకట్, విజయ్, రషీద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మర్సకుంటతండాలోని వడ్డెర కాలనీకి చెందిన వార్డు సభ్యుడు పల్లపు నర్సింహ ఆధ్వర్యంలో అశోక్, గోపి, వెంకన్న, చిన్న, బుజ్జి, హరితో పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం కోదాడ క్యాంపు కార్యాల యంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. నల బోలు సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం


హుజూర్‌నగర్: ఏఐటీయూసీ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్

హుజూర్‌నగర్ : పట్టణంలోని సీపీఐ కార్యాలయం లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళ వారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు పాలకూరి బాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇందిరాల వెంకటేశ్వర్లు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జెట్టి ప్రసాద్, నాయకులు పాపారావు, గోపి, లక్ష్మయ్య, సత్యానం దం, లక్ష్మీనారాయణ, సుబ్బారావు, శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడఅర్బన్ : కోదాడలోని ఏఐటీయూసీ కార్యా లయంలో మంగళవారం ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు పోతు రాజు సత్యనారాయణ ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షుడు ఎస్‌కే లతీఫ్, ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు జీవీరాజు, జేక్ జానీ, శ్రీనివాస్, నాగ రాజు, నాగుల్‌మీరా, రమేష్, సైదా, రవి తదితరు లు పాల్గొన్నారు.

సమస్యలపై ఏఐటీయూసీ పోరాటాలు

గరిడేపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించ డంలో ఏఐటీయూసీ ముందున్నదని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి అన్నారు. ఏఐటీయూసీ 103వ వార్షికోత్సవం సంద ర్భంగా మండల కేంద్రంలో ఏఐటీయూసీ కార్యా లయం వద్ద సీనియర్ నాయకుడు మస్తాన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మం డల నాయకులు యడవెల్లి వెంకటేశ్వర్లు, ఆనంద రావు, రమేష్, సతీష్, రవి పాల్గొన్నారు.

వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి


పుట్టిన రోజు జరుపుకుంటున్న రిటైర్డు ఉద్యోగులను సత్కరిస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

కోదాడఅర్బన్ : ప్రతిఒక్కరూ వృద్ధాప్యాన్ని సం తోషంగా గడపాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కోదాడలోని పెన్షనర్స్ భవన్ లో విశ్రాంత ఉద్యోగుల సామూహిక పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా కేక్ కట్ చేశారు. అనంతరం పుట్టిన రోజు జరుపు కున్న విశ్రాంత ఉద్యోగులను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. విశ్రాంత ఉద్యోగుల సం ఘం నాయకులు పాల్గొన్నారు.